# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 1, నవంబర్ 2025





## మహనీయుల స్ఫూర్తితో
# దేశ ఐక్యతకు పాటుపడాలి

✣ **ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

ఆసిఫాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మహనీయుల స్ఫూర్తితో దేశ ఐక్యతకు ప్రతీ ఒక్కరు పాటుపడాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి(ఎక్త దివాస్) పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారంజిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జెండా ఊపి 2కె రన్ ను ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కేబీ చౌక్ మీదుగా 2 కిలోమీటర్ల దూరం వరకు ఈ పరుగుపందెం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఏకతకు ప్రతీక అని, ఆయన కృషి వల్లే దేశం ఐక్యంగా నిలిచిందన్నారు. ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యత, అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఆర్ఐలు పెద్దన్న, విద్యాసాగర్, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.




# జాతీయ సమైక్యతకు నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్

★ **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

దేశ ప్రజలందరినీ ఏకతాటి పైకి తీసుకువచ్చి జాతీయ సమైక్యతకు నిదర్శనంగా నిలిచిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఐ.బి. చౌరస్తా వరకు నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ 2కె రన్ కార్యక్రమాన్ని డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, జిల్లా క్రీడా యువజన సర్వీసుల అధికారి హనుమంతరావు లతో కలిసి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రజలందరినీ ఐక్యం చేస్తూ జాతీయ సమైక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని అన్నారు. కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంతీయ, సాంస్క్ఋృతిక విభేదాలు లేకుండా ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చారని, మిగతా 2లో..

# సింగరేణి పవర్ప్లాంట్లో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

జైపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

శుక్రవారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో సైబర్ మోసాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.టీ.పి.పి ఈడి సిహెచ్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు ఉద్యోగులకు సైబర్ మోసాల పట్ల శ్రీనివాసరావు డిజిఎం(ఐటి), నానా ఫర్ణవీస్, డిప్యూటీ చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అపరిచిత ఫోన్ కాల్స్, మెసేజ్లకు ఇతర ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు. తెలియని వ్యక్తులకు మన వ్యక్తిగత సమాచారాన్ని ఇవ్వకూడదని అలాగే సోషల్ మీడియాలో పర్సనల్ ఫోటోలు, మొబైల్ నెంబర్స్, ఈమెయిల్ ఐడిలు, బ్యాంకు డీటెయిల్స్, ఆధార్ నంబర్, ఇంకా ఇతర సమాచారాన్ని పంచుకోకూడదని అన్నారు.. మనం తెలియకుండా చేసే ఇటువంటి పనులే సైబర్ నేరగాళ్లకు ఒక ఆధారంగా పని చేసి తద్వారా మోసపోవడం జరుగుతుందని తెలిపారు. మన రోజువారీ కార్యక్రమాలలో ఇంటర్నెట్ను వాడుతున్నామని, దానికోసం అత్యాధునిక యాంటీవైరస్ సాఫ్ట్వేర్ని ఉపయోగించాలన్నారు. అలాగే మొబైల్ ఫోన్లో కూడా లేటెస్ట్ యాంటీవైరస్ సాఫ్ట్వేర్ వాడాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈమెయిల్ పాస్వర్డ్, బ్యాంకింగ్/ గూగుల్ పే /ఫోన్ పే పాస్వర్డ్లు ఇంకా ఇతరత్రా వాటిని మార్చుకోవాలని తెలిపారు. అలాగే పాస్వర్డ్ లు 12 అంకెలకు మించి ఉండలన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు సైబర్ లింకులు పంపిస్తే వాటిని ఓపెన్ చేయకూడదని అన్నారు. ఒకవేళ వాటిని క్లిక్ చేస్తే మన వ్యక్తిగత సమాచారం మొత్తం సైబర్ నేరగాళ్ళ చేతుల్లోకి వెళుతుందన్నారు. మన సంస్థ కూడా ప్రస్తుతం లేటెస్ట్ యాంటీవైరస్ సాఫ్ట్వేర్ ను ఉపయోగిస్తున్నదన్నారు. అలాగే ఉద్యోగులకి నిర్దిష్టమైన వెబ్ సైట్ లను మాత్రమే అందుబాటులో ఉంచుతూ సైబర్ దాడులు మిగతా 2లో..



## విద్యుత్ అధికారులకు వినియోగదారుల ఫోరమ్
# జరిమానా

కాగజ్నగర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

వినియోగదారునికి విద్యుత్ సరఫరా చేయకపోవడం, చెల్లించిన మొత్తం మొత్తాన్ని వృథా చేసినట్లు వ్యవహరించిన విద్యుత్ అధికారులపై వినియోగదారుల ఫోరమ్ చర్యలు తీసుకుంది. ఈ మేరకు కాగజ్ నగర్ డివిజన్ అధికారులకు రూ.7,000 జరిమానా విధిస్తూ, ఉత్తర్వులు జారీ చేసింది. సిర్పూర్ కాగజ్నగర్ మండలంలోని బోరిగావ్ గ్రామానికి చెందిన ముస్తాఫా అలీ తన బంధన్ ఫంక్షన్ హాల్ కోసం కొత్త విద్యుత్ కనెక్షన్ పొందేందుకు విద్యుత్ శాఖకు దరఖాస్తు చేసి మిగతా 2లో..




# భార్గవ్ మృతికి కారణమైన ఎంపీడీవోను సస్పెండ్ చేయాలి

✧ **నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం డిమాండ్**

బెల్లంపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

3లో..

# విద్యుత్ అధికారులకు వినియోగదారుల ఫోరమ్ జరిమానా

(మొదటిపేజీ తరువాయి)

రూ.1,92,536 చెల్లించారు. అయితే ఏడాది గడిచినా విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో పాటు, ఆయన చెల్లించిన డిటిఆర్‌ను ఇతరులకు కనెక్షన్ ఇవ్వడానికి ఉపయోగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విషయంపై నిజామాబాద్ వినియోగదారుల ఫోరమ్ విచారణ జరిపింది. ఫోరమ్ చైర్‌పర్సన్ ఈ.నారాయణ, సభ్యులు ఎస్.రామకృష్ణ, ఎల్.కిషన్ ఆధ్వర్యంలో విచారణ సాగింది. విచారణ అనంతరం ఫోరమ్ తేల్చిన మేరకు, విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుని సమ్మతి లేకుండా ఇతరులకు కనెక్షన్ ఇచ్చారని, దీనివల్ల వినియోగదారుడు నష్టపోయారని నిర్ధారించింది. దీంతో సిర్పూర్ కాగజ్ నగర్ డివిజనల్ ఇంజనీర్‌పై రూ.7,000 జరిమానా విధిస్తూ, 15 రోజుల్లో ఆదేశాలు అమలు చేయాలని ఫోరమ్ ఆదేశించింది. అలాగే గడువులోగా ఉత్తర్వులు పాటించకపోతే ప్రతిరోజు రూ.1,000 అదనపు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఫోరమ్ ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు విచారణ జరిపి, డిటిఆర్ వ్యవహారంపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించింది.

# ఇందిరమ్మ చూపిన మార్గం నేటికీ దిక్సూచి


**రామకృష్ణాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా రామకృష్ణాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ పిన్నంటి రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దేశ కీర్తిని ప్రపంచం నలుమూలలా చాటిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ, రాజకీయ జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని భారతదేశ చరిత్రలో అజరామరమయ్యారని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధి కోసం బ్యాంకుల జాతీయకరణ, జమీందారీ వ్యవస్థ రద్దు, గరీబీ హటావో వంటి విప్లవాత్మక పథకాలతో ఆమె ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మహిళా నాయకత్వానికి ఆదర్శమని, ఆమె ధైర్యం, అంకితభావం నేటికీ స్ఫూర్తినిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్, గోపు రాజం, బొద్దుల ప్రేమ్ సాగర్, బత్తుల వేణు, నేరెళ్ల చంద్రయ్య, ఉప్పలపు సురేష్, పందిరి లింగయ్య, భీమా మల్లేష్, మల్లేశ్, నాయకురాలు జలిగం రాజేశ్వరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించిన అమ్మాయి కోసం సెల్‌టవర్ ఎక్కిన యువకుడు

**బెజ్జూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**


సెల్ టవర్ ఎక్కిన యువకుడు


కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని మద్దిగూడ గ్రామానికి చెందిన కోర్తే కిష్టయ్య అనే యువకుడు శుక్రవారం సెల్ టవర్ ఎక్కాడు. బెజ్జూర్ మండలం సులుగుపల్లి గ్రామానికి చెందిన అమ్మాయిని ప్రేమిస్తున్నానని, తమ ప్రేమకు అమ్మాయి తల్లిదండ్రులు అడ్డుపడుతున్నారని సులుగుపల్లి గ్రామం దగ్గర ఉన్న సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. దీంతో అక్కడ కొంతసేపు ఏమి జరుగుతుందో అనే ఉత్కంఠ వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న బెజ్జూర్ ఎస్ఐ సర్తాజ్ పాషా, గ్రామస్తులు వచ్చి అబ్బాయికి నచ్చజెప్పడంతో సెల్ టవర్ పై నుండి క్రిందికి దిగడం జరిగింది. పూర్తి వివరాలు గమనించినట్లయితే గత కొన్ని రోజుల క్రితం యువకుని తల్లిదండ్రులకు తాను ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నట్లు యువకుడు ముందుగానే తెలిపాడని, దీంతో యువతి తల్లిదండ్రులతో మాట్లాడడానికి ప్రయత్నించారు. వారు యువకుని కుటుంబం క్రైస్తవ మతాన్ని పాటించడంతో తాము తమ అమ్మాయిని ఇవ్వలేమని చెప్పినట్లు యువకుని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో మనస్థాపన చెంది తన కొడుకు ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు వారు పేర్కొన్నారు. ఇక్కడ తమకు న్యాయం జరగలేదని తాము పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వనున్నట్లు యువకుని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఆకాంక్షిత బ్లాక్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

## - ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

ఆకాంక్షిత బ్లాక్ జిల్లాలోని తిర్యాణి మండలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆకాంక్షిత బ్లాక్ తిర్యాణి మండలంలో చేపట్టవలసిన మౌలిక వసతుల పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, రోగులతో వచ్చే సహాయకులకు వెయిటింగ్ గదులను నిర్మించాలని, రోగులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను సమకూర్చాలని తెలిపారు. విద్యార్థుల కొరకు పాఠశాలలలో కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఆకాంక్షిత కార్యక్రమంలో భాగంగా తిర్యాణి మండలాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, తిర్యాణి మండల అభివృద్ధి అధికారి మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి పవర్‌ప్లాంట్‌లో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

(మొదటిపేజీ తరువాయి)

జరగకుండా నిరోధిస్తున్నదన్నారు. అనంతరం సైబర్ నేరాలపై నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఎం ఎస్టిపిపి శ్రీ ఎం నరసింహారావు గారు, జీఎం(పిసిఎస్) అండ్ (ఓ అండ్ ఎం) మదన్మోహన్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏఐటియుసి పిట్ సెక్రెటరీ సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఎ.ఐ బ్రాంచ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, డిజిఎం (సివిల్) ఆజాజుల్లా ఖాన్, డీజీఎం (పర్సనల్), డి కిరణ్ బాబు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతకు నిదర్శనం సర్దార్ వల్లభాయ్ పటేల్

(మొదటిపేజీ తరువాయి)

భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. దాదాపు 530 రాష్ట్రాలను భారతదేశంలో విలీనం చేశారని, పౌర హక్కులు, రైతు ప్రయోజనాల కోసం కృషి చేశారని తెలిపారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగితే రాష్ట్రం, దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని, దేశభక్తి, సమైక్యత భావం ప్రతి ఒక్కరిలో ఉండాలని తెలిపారు. ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధికి కృషిచేసిన మహనీయుల ఆశయాలను యువత సమిష్టిగా ముందుకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కౌటాలలో 2కె రన్

## - 2కె రన్ లో పాల్గొన్న సీఐ సంతోష్,ఎస్సై చంద్రశేఖర్

**కౌటాల అక్టోబర్ 31 ప్రభాతవార్త**

జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా కౌటాల మండల కేంద్రంలో శుక్రవారం 2కె రన్ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కౌటాల సీఐ బి. సంతోష్ , ఎస్ఐ చంద్రశేఖర్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కౌటాల మినీ స్టేడియం నుండి ప్రారంభమైన రన్ తలోడి క్రాస్ రోడ్ వరకు కొనసాగింది. పోలీసులు , యువత, స్థానిక ప్రజలు విస్తృతంగా పాల్గొని దేశ ఐక్యత, సమగ్రత, సఖ్యత విలువలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న భారతదేశపు ఉక్కు మనిషి, దేశ తొలి హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆయన దేశంలోని 560కుపైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ సమగ్రతకు పునాది వేశారన్నారు. యువత, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సామాజిక సఖ్యతను బలోపేతం చేస్తాయన్నారు. ప్రతి పౌరుడు దేశ ఐక్యత, సమగ్రత పట్ల కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసినందుకు రన్ లో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలను కొనసాగించే ప్రతిజ్ఞ చేశారు.

# నూతన ఎంపీడీవోకు సన్మానం

**కెరమెరి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

కెరమెరి నూతన ఎంపీడీఓగా పదవి బాధ్యతలు చేపట్టిన సురేష్ కుమార్‌కు మాలి సంఘం నాయకులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి కృషి చేయాలన్నారు. సన్మానించిన వారిలో మాలి సంఘం మండల్ అధ్యక్షుడు కోట్రంగే తిరుపతి, ఉపాధ్యక్షుడు, మోహర్లె నాగేష్, కౌడే, మోతీరామ్, మురళి, శ్రీధర్, అదే దిలీప్, ముహర్లే రాందాస్, తదితరులు పాల్గొన్నారు.



# భార్గవ్ మృతికి కారణమైన ఎంపీడీవోను సస్పెండ్ చేయాలి

## * నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం డిమాండ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

బెల్లంపల్లి మండలం ఈ జీ ఎస్ టెక్నీకల్ అసిస్టెంట్ దుగుట భార్ఘవ్ మృతికి కారణమైన కారణమైన బెల్లంపల్లి ఎంపీడీవోను ఎంపీడీవో మహేందర్ ను ఉన్నత అధికారులు వెంటనే సస్పెండ్ చేయాలని నేతకాని మహల్ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గోమాత శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి రామటెంకి రాజలింగు, జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్, జిల్లా సెక్రెటరీ గట్టు బానేష్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని సోమగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించి నేమ్ బోర్డులు ఏర్పాటు చేసేందుకు విషయమై టెక్నికల్ అసిస్టెంట్ భార్గవ్ కాంట్రాక్టర్ తో 131 బోర్డులకు 120 బోర్డులు నిర్మింపచేయించాడని వారు తెలిపారు. మిగతా బోర్డులు వర్షాల వల్ల నిర్మించలేక పోయినట్లు వారు తెలిపారు. దళిత టెక్నికల్ అసిస్టెంట్ అని భార్గవ్ ను పనుల విషయంలో ఎంపీడీవో మానసిన వత్తిళ్లకు గురిచేశాడని వారు తెలిపారు. బృహత్ పల్లె ప్రకృతి వనం కు వాటరింగ్ బిల్లు రూ,, 1.72 లక్షలు ఎం పీ డీ వో మహేందర్, సోమగూడెం పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్ ప్రసాద్ లు కలిసి ముందుగానే కాజేశారన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో ను ప్రశ్నించిన భార్గవ్ కు ఎంపీడీవో పథకం ప్రకారం రూ,, 25 వేల చెక్కు ఇచ్చాడని వారు పేర్కొన్నారు. అంతే కాకుండా బిల్లు మొత్తం భార్గవ్ కాజేసినట్లు పైగా తన వద్దే లంచం రూ,, 25 వేలు తీసుకున్నట్లు జిల్లా డీఆర్డీవో కు గత నెల 23 న ఎంపీడీవో ఫిర్యాదు చేశారని వారు స్పష్టం చేశారు. అంతే కాకుండా నేమ్ బోర్డుల బిల్లు రూ,5.80 లక్షలు పనిచేసిన కాంట్రాక్టర్ కు ఇచ్చాడని వారు పేర్కొన్నారు. ఈ బిల్లులో తనకు 20 శాతం పర్సంటేజీ ఇవ్వాలని టీఏ భార్గవ్ ను ఎంపీడీవో వేదించాడని వారు వివరించారు. ఎంపీడీవో వేధింపుల తోనే అనా రోగ్యానికి గురై మదన పడి ఈసీ భార్గవ్ మృతి చెందాడని వారు తెలిపారు. ఎంపీడీవో గతంలో బెల్లంపల్లి లో పని పనిచేసిన సమయంలో 350 పేదల ఫెన్షన్ లు తొలగించారని వారు తెలిపారు. ఆయన ఎంపీడీవో గా పనిచేసిన మండలాల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ ఘనచరిత్ర మహేందర్ కు ఉందని వారు వివరించారు. షోషల్ మీడియా లో తమ పై వీడియో పోస్టులు చేసిన ఎంపీడీవో ఆయన మంచివాడని తనకు తాను సోషల్ మీడియా ఎంపీడీవో పోస్టులు పెట్టు కోవడం గర్హనియమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎంపీడీవో మహేందర్ ను సస్పెండ్ చేయాలనీ వారు డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు ముత్తె నవీన్, లింగంపల్లి భీమేష్, ఎండీ అప్తాబ్, కోట సునీల్, గోమాస ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలు పగడ్బందీగా చేపట్టాలి

## - కలెక్టర్ కుమార్ దీపక్

**తాండూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

జిల్లాలో నవంబర్ మొదటివారం నుంచి ప్రారంభించనున్న పత్తి కొనుగోలు ప్రక్రియ పగడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలంలోని మహేశ్వరి కాటన్స్, శ్రీరామా జిన్నింగ్ ప్రెస్సింగ్ యూనిట్ లను శుక్రవారం కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా సీసీఐ రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి పత్తిని కొనుగోలు చేస్తుందన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలన్నారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జ్యోత్స్న, రెవెన్యూ సిబ్బంది, జిన్నింగ్ మిల్లు నిర్వాహకులు ఉన్నారు.



# అధికారులతో సమీక్ష సమావేశం

**వేమనపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో కుమారస్వామి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలందరికీ ఈకేవైసీ పూర్తి చేయాలని, ఎన్ఎంఎంఎస్ యాప్, ప్రతి గ్రామ పంచాయతీలో నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తిస్థాయిలో చేయాలని, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి, జలాడుత్ యాప్, కార్బన్ క్రెడిట్ అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఇట్టి సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాందేడ్ బస్సును సద్వినియోగం చేసుకోండి

**సారంగాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



నిర్మల్ డిపో నుండి నూతనంగా బస్సు నడపటం జరుగుతుంది.ఇది నిర్మల్ నుండి 7.20 నిముషలకు బయలుదేరుతుంది స్వర్ణ కు 7.50నిముషాలకు వస్తుంది. నాందేడ్ కు 12.00 గంటలకు చేరుకుంటుంది.ఇది నిర్మల్ చించోలి,దని, జామ్, సారంగాపూర్, కౌట్ల బి,స్వర్ణ, మీదుగా షివుని,ఇస్లాపూర్ హిమాయత్ నగర్, మీదుగా నాందేడ్ కు బస్సు ను ప్రారంభించడం జరిగింది. ప్రజల సౌకర్యార్థం ఈ బస్సు నడపడం జరుగుతుంది.అదే రూట్ లో తిరిగి నిర్మల్ కు 5.00గంటలకు చేరుకుంటుంది.అని డిపో మేనేజర్ తెలిపినాడు.



సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

# సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**పెంచికల్ పేట్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలంలోని జిల్లేడ గ్రామానికి చెందిన పోర్తేటి సాగర్ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకొని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా అతనికి మంజూరైన 28500 రూపాయల చెక్కును శుక్రవారం బిజెపి మండల నాయకులు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారుల ప్రమేయం లేకుండా ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదేశాల మేరకు బాధితునికి చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుకిడే రాజేష్, నాయకులు మధుకర్, నాగన్న, ప్రభాకర్, పురుషోత్తం, శంకర్, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సారంగాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ప్రభుత్వం సిసిఐద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించింది.పత్తి విక్రయించుకునే రైతులు మద్దతు ధర పొందాలని. మార్కెట్లోనే అమ్ముకోవాలని దళారులకు అమ్ముకోకూడదు అని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది అన్నారు. మండల కేంద్రంలోని కేదార్నాథ్ జిన్నింగ్ మిల్ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది.మార్కెట్ కార్యనిర్వహణ అధికారి నేనావత్ దుంధా ప్రతి రైతు మొదట రైతు కపాస్ కిసాన్ యాప్ లో పేరు నమోదు చేసుకొని తరువాత పత్తిని మార్కెట్ తీసుకువచ్చే ముందు ఎంత పత్తి అమ్మడం జరుగుతుంది అని స్లాట్ నమోదు చేసుకొని రావాలి. వచ్చే ముందు ఆధార్,పట్టా పాస్ బుక్ ను తీసుకొని రావాలని తెలిపినాడు.రైతులు పత్తి విక్రయించే సమయం లో ఏఇఓ ను కలిస్తే బాగుంటుంది. తప్పనిసరి పరిస్థితిలోనైతే మార్కెట్ కేంద్రంలో పేరు నమోదు చేయించడం జరుగుతుంది అని తెలిపారు.





# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి దివాకర్ గౌడ్ అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్స వంను పురస్కరించుకుని శుక్రవారం ఏఐటీయూసీ కుమురం భీం జిల్లా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి దివాకర్ గౌడ్ , సివిల్ సప్లై గోదాంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్ లు కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి కార్మికవర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటీయూసీ ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, అశోక్, భూమన్న,వెంకన్న, సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్‌లు అందజేత

**లక్షెటిపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

లక్షెటిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో పట్టణానికి చెందిన లక్షి ్ర, అజయ్ మొబైల్ బజార్ ఏరియాలో మిస్ అయ్యింది. అతను పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగా, ఎస్సై సురేష్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రేస్ చేసి, పోలీస్‌స్టేషన్‌లో మొబైల్‌ఫోన్లు అందించడం జరిగిందని ఎస్సై తెలిపారు.






ఇండ్ల నిర్మాణా పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ అల్బార్ట్

## ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### - ఎంపిడిఓ అల్బార్ట్

పెంచికల్ పేట్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :

ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలనీ ఎంపిడిఓ అల్బార్ట్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెంచికల్ పేట్, ఎల్కపల్లి, లోడ్పల్లి, ఎల్లూర్ గ్రామ పంచాయతీలలో పర్యటించి ఇందిరమ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం అందించే నిధులు సకాలంలో జమవుతున్నందున ఇండ్ల నిర్మాణా పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇండ్లు మంజూరై ఇప్పటికి పనులు మొదలుపెట్టని లబ్ధిదారుల పేర్లను తొలగిస్తామని అన్నారు. అయన వెంట హౌసింగ్ ఏఈ సందీప్, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### - ఎంపీడీవో సత్యనారాయణ

సిర్పూర్ (టి), అక్టోబర్ 31, ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) పంచాయతీలోని శివపూర్ పాతట్ల గూడా కాలనీలో శుక్రవారం రోజున ఎంపీడీవో సత్యనారాయణ ప్రభుత్వం నిరుపేదల కొరకు ఇందిరమ్మ ఇండ్లపథకం ద్వారా ఇండ్లు కేటాయించి గూడు కల్పిస్తుందన తెలిపారు. ఈ పథకంలోలబ్ధి పొందిన వారుఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు

## ఉపాధ్యాయుని విధులు చింతకుంటలోనే కొనసాగించాలి

సిర్పూర్ (టి), అక్టోబర్ 31, ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) మండలం చింతకుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుని వేరొక మండలానికి డిప్యూటేషన్ పై పంపించడాన్ని నిరసిస్తూ చింతకుంట గ్రామస్తులు శుక్రవారం రోజున మండల విద్యాధికారి కార్యాలయం ఎదుట ప్లకార్డు పట్టుకొని మా ఉపాధ్యాయుని ఎక్కడికి తరలించ కుండా మా పాఠశాలలో విధులు నిర్వహించేలా చూడాలని ఎంఈఓ కార్యాలయంలో వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

# పత్తికి మద్దతు ధర 12000 ప్రకటించాలి

### - సిఐటియు మండల కన్వీనర్ కుటికెల ఆనందరావు

కెరమెరి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పత్తికి కనీస మద్దతు ధర, 12000 వేలు ప్రభుత్వం ప్రకటించాలని సిఐటియు మండల కన్వీనర్ ఆనందరావు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ .. జిల్లాలో పత్తి రైతుల పరిస్థితి మరి దారుణంగా మారింది ఆరంభం నుంచే పత్తి రైతులను కష్టాలు వెంటాడుతూ వస్తున్నాయి పత్తి మొలకలు వేసినప్పుడు వర్షాలు లేక పంట ఎదుగుదల లోపించి పెట్టుబడులు పెరిగిపోయాయి తీర ఇప్పుడు కురిసిన వర్షాలతో తక్కువ దిగుబడి వస్తుందని, పత్తి తీసే సమయంలో నాలుగు రోజులుగా గాలితో కూడిన వర్షాలు కురుస్తుండడంతో ముసురు పట్టడంతో పూర్తిగా తడిసింది సగానికి పైగా పత్తి కోతకు గురై పనికిరాకుండా పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ఎకరాకు 10 క్వింటల దిగుబడి వస్తుందని భావించగా వర్షంతో ఆ ఆశలు అడియాశలయ్యాయి ఎకరాలకు కనీసం 20 నుంచి 30 వేలకు నష్టపోయినట్లు పత్తి రైతులు వాపోతున్నారు నాణ్యత లేదనే సాకుతో సీసీఐ కేంద్రాల్లో పత్తి కొనుగోలు చేయకపోతే మా పరిస్థితులు ఎలా ఉంటుందని రైతులు వాపోయారు కనీస మద్దతు ధర 12000 వేల వరకు మద్దతు ధర ప్రకటించి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఇప్పటికే రైతులు ఎన్నో అప్పుల పాలైనారు ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ధాన్యం కొనుగోలు రాష్ట్ర ప్రభుత్వం పత్తి కొనుగోళ్లలో అండగా ఉండి రైతులను ఆదుకోవాలన్నారు. గొత్రె శంకర్ రాథోడ్ నామ్దేవ్ షేక్ మున అక్తర్ తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ కళాకార్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిప్పకుర్తి శ్రీనివాస్ నియామకం

జైపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని ఇందారం గ్రామానికి చెందిన చిప్పకుర్తి శ్రీనివాస్ భారతీయ కళాకార్ సంఘ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగానియమించి, నియామక పత్రం అందజేశారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రములోని ఝాన్సీలో అక్టోబర్ 28,29 తేదీలలో జరిగిన భారతీయ కళాకార్ సంఘ్ జాతీయ సమావేశానికి మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, చిప్పకుర్తి ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు, చిత్రకళా ఉపాధ్యాయుడు చిప్పకుర్తి శ్రీనివాస్‌కు ఆహ్వానం అందగా సమావేశానికి హాజరయ్యారు. తన చిత్రకళలో చేస్తున్న సేవను గుర్తించి పదవి అప్పాజెప్పారు. దేశం నలు మూలల నుండి వేల మంది చిత్రకారులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా గాజుల రాము, ఉపాధ్యక్షులుగా కొత్తురి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలు, ప్రచార కార్యదర్శిగా ఆంజనేయులు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా కాసుల పద్మావతి, మహిళ ప్రధాన కార్యదర్శి గా సాగంటి మంజులను నియమించి, పదవి బాధ్యతలు అప్పగించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చిప్పకుర్తిశ్రీనివాస్ మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ కళాకారుల హక్కులను కాపాడి చిత్రకళకు మరింత మంచి గుర్తింపు తెస్తామన్నారు. తనకు పదవి బాధ్యతలు కట్టబెట్టిన జాతీయ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో లోని చిత్రకారులు శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.



## ఎఐటియుసి జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షుడు

బజార్‌హత్నూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కార్మికులు, ఏఐటియుసి 106వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ద్వారా కార్మికుల హక్కులను సాధించిన ఘనత ఏఐటీయూసి దక్కిందన్నారు. బజార్‌హత్నూర్‌లో గల శివాజీ కూడలిలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కీర్తి రమణ, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్, భవన నిర్మాణ కార్మికులు ఆటో డ్రైవర్లు, ఆయా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### - తాండూర్ సిఐ దేవయ్య...

తాండూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

భారతదేశ తొలి మాజీ హోం మంత్రి, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో మనమందరం ఐకమత్యంతో ముందుకెళ్లాలని తాండూర్ సీఐ దేవయ్య అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొనిస్థానిక పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రీయ ఏక్తా దివస్ ఘనంగా నిర్వహించారు. మాదారం పోలీస్ స్టేషన్ క్రీడా మైదానంలో సీఐ 2కె రన్ ను ప్రారంభించారు. మాదారం పోలీస్ స్టేషన్ క్రీడా మైదానం నుండి ఐబి జాతీయ రహదారి వరకు పోలీసులు, యువకులు, వాకర్స్ క్లబ్ సభ్యులు ఎంతో ఉల్లాసం, ఉత్సాహంగా 2కే రన్ నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ నిజాం రజాకార్లను తరిమికొట్టి స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యత చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. కార్యక్రమంలో తాండూర్, మాదారం ఎస్సైలు కిరణ్ కుమార్, సౌజన్య, నాయకులు, యువకులు, క్రీడాకారులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో..

రామకృష్ణాపూర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీసులు "రన్ ఫర్ యూనిటీ" పేరుతో 2కె రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. దేశ సమైక్యతకు చిహ్నంగా నిలిచిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక ఠాగూర్ స్టేడియం నుండి ప్రారంభమైన ఈ పరుగు సూపర్ బజార్ మీదుగా ఆంజనేయుడి విగ్రహం వరకు కొనసాగింది. "రన్ ఫర్ యూనిటీ" నినాదాలతో దారిపొడవునా ప్రజలు ఉత్సాహంగా పరుగెత్తారు. యువత, అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు పాల్గొని సమైక్యతా సందేశాన్ని చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ భారతదేశ సమైక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి వారసత్వాన్ని స్మరించుకునే ఉద్దేశ్యంతో ఈ రన్ నిర్వహించాం. పట్టణ ప్రజల ఉత్సాహభరిత భాగస్వామ్యం ప్రేరణదాయకం అని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ రామకృష్ణాపూర్ పోలీసులు ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం సమైక్యతకు నిదర్శనం. ఇలాంటి జాతీయ ఏకతా వేడుకలకు మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు, క్రీడా ప్రతిభావంతులు, వారి పి.ఈ.టి టీచర్, సీనియర్ అథ్లెట్లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల ఉద్యోగులు, పాత్రికేయులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



యువకులతో పాటు పరుగు తీస్తున్న ఎస్సై జగదీశ్వర్ రెడ్డి

**వేమనపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

వేమనపల్లి మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ పరుగు ద్వారా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు, స్ఫూర్తి ప్రజల్లోకి చేరాలని నిర్వాహకులు ఆకాక్షి ంచారు. ఇందులో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా స్థానికులు,యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సింగరేణి పవర్ ప్లాంట్‌లో..

**జైపూర్, అక్టోబర్ 31,ప్రభాత వార్త**

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని సింగరేణి పవర్ ప్లాంట్ లోఘనంగా నిర్వహించారు. ఎస్టిపిపి ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎస్టీపీపీ ఈడి శ్రీ సిహెచ్ చిరంజీవి గారు మాట్లాడుతూ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, ఆధునిక భారతదేశ నిర్మాత. ఆయనను భారతదేశపు ఉక్కు మనిషిగా గౌరవిస్తారని అన్నారు. భారత దేశం బ్రిటిష్ పాలన స్వాతంత్రం పొందిన తర్వాత 500 కంటే ఎక్కువ రాచరిక సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడానికి పటేల్ కీలక పాత్ర పోషించారని అన్నారు. హైదరాబాద్, జునాగఢ్ వంటి అనేక సంస్థానాలు ఆయన నాయకత్వంలో భారత యూనియన్‌లో భాగమయ్యాయని అన్నారు. ఈ ఏకీకరణ వల్లనే భారతదేశం జాతీయ సమైక్యతను సాధించగలిగిందని అన్నారు. దీని కారణగా నే పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఒక ఆధునిక, ఏకీకృత భారతదేశ నిర్మాణానికి ఒక ముఖ్యమైన పునాది వేశారని అన్నారు. వారిని నేటి యువత,ప్రతి సింగరేణి ఉద్యోగి ఆదర్శంగా తీసుకోని మన సంస్థ అభివృద్ధికి, తద్వారా రాష్ట్ర దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం అధికారులు ఉద్యోగులు కలిసి జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో సింగరేణి పవర్ ప్లాంట్ జి.ఎం నరసింహారావు, జీఎం (పిసిఎస్) (ఓ అండ్ ఎం) మదన్మోహన్, ఏఐటియుసి అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పర్శయ్య, సి.ఎం.ఓ.ఎ.ఐ బ్రాంచ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, ఫైనాన్స్ ఏ.జి.ఎం మురళీధర్,(సివిల్) డీ.జి.ఎం ఆజాజుల్లా ఖాన్, (పర్స నల్) డీ.జి.ఎం కిరణ్ బాబు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త**

సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్ధార్ 150 సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం నుంచి మహాత్మా జ్యోతి బాపులే చౌక్ వరకు యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగేల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ నిజాం మెడలు వంచి రజాకారులను తరిమికొట్టి స్వతంత్ర భారతదేశంలో తెలంగాణను ఐక్యం చేసిన వీరుడని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగేలా మల్లికార్జున్, యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి సూచిత్, జిల్లా కొ కన్వినర్ పెందోర్ మారుతీ, సిర్పూర్ నియోజక వర్గం అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, జిల్లా నాయకులు పలు మండలాల అద్యక్ష ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లింగాపూర్‌లో..

## ఉత్సాహంగా పోలీసుల 2కే రన్




## పెంచికల్ పేట్ పోలీసుల ఆధ్వర్యంలో..

**పెంచికల్ పేట్, ప్రభాతవార్త**

జాతీయ ఏకత దినోత్సవం సందర్భంగా పెంచికల్ పేట్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 2కే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ రన్ లో యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు దేశ ఏకత, సామరస్యం, సహనమే అభివృద్ధికి పునాది అన్నారు. యువత ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో ఐక్యతను చాటాలని తెలిపారు.

**లక్షెటిపేట అక్టోబర్ 31 ప్రభాతవార్త**

భారతదేశ ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని సిఐ డి. రమణమూర్తి అన్నారు. ఉక్కుమనిషి పటేల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా పాత బస్టాండ్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ రన్లో పాల్గొనడం ద్వారా మనం పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా భవిష్యత్ తరాలకు ఐక్యత సందేశాన్ని అందిద్దామన్నారు.. ఈ కార్యక్రమంలో సిఐ రమణమూర్తి తో పాటు ఎస్ఐ గోపతి సురేష్, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త**

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో భారత దేశ తొలి ఉపప్రధానమంత్రి ఐకమత్య శిల్పి" సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి , వైస్ ప్రిన్సిపాల్ డా. లక్షీనర్సింహం కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్, లెక్చరర్లు శారద, వెంకటేశ్వర్లు, యమ్. రాజేశ్వర్, కాంట్రాక్ట్, గెస్ట్ లెక్చరర్లు పాల్గొన్నారు. ముందుగా సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ సర్దార్ పటేల్ భారత ఐక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తి కావాలి. విద్యార్థులు ఆయన స్ఫూర్తితో సమాజ సేవా భావాన్ని అలవరచుకోవాలి" అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డా. లక్షీనర్సింహం సర్దార్ పటేల్ జీవిత చరిత్రను విపులంగా వివరించి, ఆయన దేశ సమైక్యతకు చేసిన కృషిని గుర్తుచేశారు. కోఆర్డినేటర్ దుర్గం జనార్ధన్ మాట్లాడుతూ, దేశం పట్ల కర్తవ్య భావం ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ముఖ్య పాత్ర పోషించింది.

**లింగాపూర్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో లింగాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ గంగన్న ఆధ్వర్యంలోలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఏకత దివష్ సందర్భంగా లింగాపూర్ గాంధీ చౌక్ నుండి కారస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వరకు విద్యార్థులు యువకులు తో కలసి 2కే రన్ నిర్వహిచడం జరిగింది. అనంతరం 2కే రన్‌లో పాల్గొన విద్యార్థులకు, ఎస్సై గంగన్న పెన్నులు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అశ్విన్, సుధాకర్, ఇతర పోలీస్ సిబంది, కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థులు .యువకులు మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. గ్రామస్తులు హోంగార్డ్ గులాబ్, ఏఎన్ఎం రంభ తాజా మాజీ సర్పంచ్ సుమలత ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీదేవి



2కే రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై అనిల్ కుమార్





నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు